తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
బుధవారం
30 జూలై 2025
సంపుటి : 347
సంచిక : 2
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు వార్తలు అవాస్తవం..

- విదేశాంగ శాఖ వర్గాలు స్పష్టం

న్యూఢిల్లీ
కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దైందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని మంగళవారం వెల్లడించాయి. నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి.యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్‌తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్‌పోర్టు కోసం అడిగింది. కానీ పాస్‌పోర్టు ఇచ్చేందుకు -మిగతా 2 లో

### కాల్పుల విరమణలో మూడో దేశం

# జోక్యం లేదు



### ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం

- ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ
- సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి
- కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు
- ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం
- సైన్యం స్థయిర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు
- ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం

న్యూఢిల్లీ,
పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా పాత్రను లోక్‌సభ వేదికగా ప్రధాని మోడీ తోసిపుచారు. ఇందులో మూడో వ్యక్తి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంలో ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. -మిగతా 2 లో




## సైన్యం చేతులు కట్టేసి. పాక్‌తో సయోధ్య

- ఉగ్రదాడులకు దీటుగా సమాధానం చెప్పడంలో విఫలం
- దమ్ముంటే ట్రంప్ వ్యాఖ్యలను ఖండించాలి
- ఆపరేషన్ సిందూర్ చర్చపై రాహుల్

న్యూఢిల్లీ
ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికుల చేతులు కట్టేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే విషయంలో ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం కొరవడిందని విమర్శించారు. తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వమే తెలియజేసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. పహల్గాం ఉగ్రదాడిని పాకిస్థాన్ -మిగతా 2 లో

# కాలుష్యరహిత సిటీగా హైదరాబాద్



### 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు

- అండర్ గ్రౌండ్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు చర్యలు
- కోర్ సిటీలో కాలుష్య నియంత్రణపై దృష్టి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,
హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంరాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని





## చిదంబరం జీ.. వారు పాక్‌కు చెందిన ఉగ్రవాదులేనని చెప్పడానికి ప్రూఫ్స్ ఉన్నాయి

- ఆయన పాకిస్థాన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉంది
- ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారే
- ఆపరేషన్ మహాదేవ్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్నాము

న్యూఢిల్లీ
26 మందిని బలిగొన్న పహల్గాం దాడి ఉగ్రవాదులు స్వదేశీ వ్యక్తులంటూ కాంగ్రెస్ నేత పి.చిదంబరంచేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా స్పందించారు. ఆయన పాకిస్థాన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ తమ వద్ద ఉన్నాయని షా స్పష్టం చేశారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చ కొనసాగుతోంది. ఈ చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. పహల్గాం దాడికి ఆపరేషన్ మహాదేవ్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్నట్లు ప్రకటించారు. ఈ ఆపరేషన్ ద్వారా పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సభలో ప్రకటించారు. ఇక ఈ సందర్భంగా దాడికి -మిగతా 2 లో




## రాజాసింగ్ .. రా అంటే మళ్లీ వాలిపోతా

- బీజేపీ నా సొంతిల్లు...కొన్నిపొరపాట్లు జరిగాయి
- గోషామహల్‌కుఉప ఎన్నిక రానేరాదు
- ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్,
గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనను బీజేపీ ఎమ్మెల్యే అని చెప్పొచ్చని, గోషామహల్‌కు మూడేళు తానే ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. కొన్ని తాను తప్పులు చేశానని, సోషల్ మీడియా మరికొన్ని తప్పుడు ప్రచారం చేసిందన్నారు. తమ పార్టీలో మిత్రులు, శత్రువులు ఉంటారని చెప్పారు. మీడియాకు రాజా సింగ్ లీక్‌లు ఇస్తున్నారని మా వాళ్లే కొందరు ఢిల్లీకి పిర్యాదు -మిగతా 2 లో

## ఉగ్రవాదుల దాడికి ఎవరు బాధ్యులో చెప్పరా?

- కాశ్మీర్‌లో సాధారణ పరిస్థితి ఉందని ఎలా చెబుతారు
- పహల్గామ్ దాడి ముమ్మాటికీ నిఘా వైఫల్యమే
- సిందూర్‌పై చర్చలో ప్రియాంక విమర్శలు



న్యూఢిల్లీ,
జమ్మూకశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చెబుతుండటంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. అంతా సజావుగానే ఉంటే, శాంతి భద్రతలు నెలకొని ఉంటే పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం -మిగతా 2 లో



## బిసి రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహార దీక్ష

- ప్రభుత్వ అనుమతితో 4 నుంచి దీక్షకు దిగుతా
- లేదంటే ఎక్కడుంటే అక్కడే దీక్ష చేస్తా
- జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరిక

హైదరాబాద్
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 -మిగతా 2 లో

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

- ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలగిస్తాం
- 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్
- మంత్రి అడ్లూరితో కలసి సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి ఉత్తమ్



నాగార్జునసాగర్,
రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ -మిగతా 2 లో

# కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

(మొదటి తరువాయి)

ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానం గా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని ఆయన హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్‌కు ఎవరు సాయం చేసినా.. చూస్తూ ఊరుకొనేది లేదని చెప్పాం. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు చెప్పాం. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాక్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశాం. పాక్‌కు చిరకాలం గుర్తుండి పోయే సమాధానం ఇచ్చాం. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి దాడులు ఆపాలని బతిమాలితేనే ఆపరేషన్ సిందూర్ నిలిపివేశామని అన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛ నిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలోనే కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు అన్నారు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణుబాంబులు బెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించాం. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌ని సమర్థించాయి. పాక్‌కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోందని,స్వార్థ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది.

## చిదంబరం జీ.. వారు పాక్‌కు చెందిన ఉగ్రవాదులేనని చెప్పడానికి ప్రూఫ్స్ ఉన్నాయి

పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ ఉన్నాయని వెల్లడించారు.'చిదంబరం జీ నిన్న ఓ ప్రశ్న లేవనెత్తారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చారని రుజువు ఏమిటని..? అడుగుతున్నారు. ఆయన ఎవరిని కాపాడాలనుకుంటున్నారు..? పాకిస్థాన్‌ను సమర్థించడం ద్వారా ఆయనకు ఏం వస్తుంది..? ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైన ముగ్గురు పాక్‌కు చెందిన ఉగ్రవాదులే. అందుకు సంబంధించిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయి. వారి దగ్గర పాక్‌లో తయారైన చాక్లెట్లు దొరికాయి. ఆ ముగ్గురి ఉగ్రవాదుల ఓటర్ వివరాలూ ఉన్నాయి. చిదంబరం పాక్‌కు క్లీన్‌చిట్ ఎందుకుఇచ్చారు..? పాకిస్థాన్‌ను కాపాడేందుకు వారు చేస్తున్న కుట్రను 130 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు' అంటూ అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉగ్రవాదుల దాడికి ఎవరు బాధ్యులో చెప్పరా?

(మొదటి తరువాయి)

ఉగ్రదాడిపై లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడారు. భారత సాయుధ బలగాల సేవలు, త్యాగాలను ప్రశంసించారు. జాతీయ భద్రతపై చెక్కుచెదరని వారి సంకల్పాన్ని కొనియాడారు. పహల్గాంలో పర్యాటకులను దారుణంగా చంపారని, వివరాలు అడిగి మరీ చంపారని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు. భార్య కళ్లముందే శుభమ్ అనే వ్యక్తిని చంపేశారని అన్నారు. పహల్గాంలో పర్యాటకుల దగ్గర భద్రతా సిబ్బంది ఎందుకు లేరని సూటిగా ప్రశ్నించారు. పర్యాటకుల భద్రత కేంద్ర ప్రభుత్వానిది కాదా? అంటూ నిలదీశారు. ఇది నిఘా సంస్థల వైఫల్యం కాదా? అని ధ్వజమెత్తారు. పహల్గాం ఉగ్రదాడి బాధ్యత ఎవరిది? ప్రధాన మంత్రిదా? హోం మంత్రిదా? రక్షణ మంత్రిదా? నేషనల్ సెక్యూరిటీ- అడ్వయిజర్‌దా? ఎవరైనా రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. జాతీయ భద్రత విషయంలో తీవ్రలోపం జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించామని అమిత్‌షా చెబుతున్నారని, అయితే కశ్మీర్‌లో గతంలోనూ టీఎఆర్‌ఎఫ్ దాడులు చేసిందని గుర్తు చేశారు. టీఆర్‌ఎఫ్ వరుస దాడులు చేస్తుంటే కేంద్రం ఏం చేస్తోందన్నారు. రక్షణమంత్రి గంటసేపు సభలో చాలా విషయాలు మాట్లాడారని, కానీ ఒక పాయింట్ ప్రస్తావించలేదన్నారు. ఏప్రిల్ 12న పట్టపగలే ఉగ్రదాడి ఎలా, ఎందుకు జరిగిందో చెప్పలేదన్నారు. 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌లో టెర్రరిస్టులను చంపినందుకు సోనియా గాంధీ కంటతడిపెట్టారంటూ హోంమంత్రి అమిత్‌షా ఆరోపించడాన్ని ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. తన కుటుంబం కూడా వ్యక్తిగతంగా నష్టపోయిందన్నారు. ఉగ్రవాదుల చేతిలో తన తండ్రి ప్రాణాలు కోల్పోయినప్పుడు తన తల్లి కన్నీళ్లు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

(మొదటి తరువాయి)

మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం నిండిందని తెలియజేశారు. సాగర్ కు దివంగత ప్రధాని నెహ్రూ గాంధీ పునాది వేస్తే దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు- అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## కాలుష్యరహిత సిటీగా హైదరాబాద్

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## సైన్యం చేతులు కట్టేసి. పాక్‌తో సయోధ్య

(మొదటి తరువాయి)

కుట్రపన్నిన క్రూరమైన ఘటనగా పేర్కొన్నారు. సాయుధ దళాలను ఉపయోగించాలనుకుంటే.. బలమైన రాజకీయ సంకల్పం ఉండాలి. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ.. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సున్నితమైన వివరాలను దాయాదికి వెల్లడించారు. అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ ప్రారంభమైందని.. 1.35కు పాకిస్థాన్‌కు ఫోన్ చేసి సైనికేతర లక్ష్యాలను ఛేదించామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారన్నారు. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని దాయాదితో చెప్పామన్నారు. అంటే.. పాక్‌తో యుద్ధం చేసే ఆలోచన లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాహుల్ గాంధీ విమర్శించారు. పాక్ విజ్ఞప్తి మేరకు యుద్ధాన్ని ఆపామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు.. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 29 సార్లు చెప్పుకొన్నారు. ఇందిరా గాంధీలా ధైర్యం ఉంటే.. ట్రంప్ 'అబద్ధాలకోరు' అని, భారత్ యుద్ధవిమానాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రకటించాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'ఆపరేషన్ సిందూర్'కు ముందు అన్ని పార్టీలు ఏకతాటిపై నిలిచాయని, తాను పహల్గాం దాడి బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు- తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని రాహుల్ గాంధీ అన్నారు.హహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ అన్నారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేసారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు.

## నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు వార్తలు అవాస్తవం..

మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు.దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

## రాజాసింగ్ .. రా అంటే మళ్లీ వాలిపోతా



(మొదటి తరువాయి)

చేశారని తెలిపారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదన్నారు. బీజేపీ పార్టీకి మాత్రమే రాజీనామా చేశానని, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదని స్పష్టం చేశారు. బీజేపీ తన ఇల్లు అని, రాజా సింగ్ రా అంటే వెంటనే పార్టీలోకి వెళ్లిపోతాను అని రాజా సింగ్ చెప్పారు. పెన్ డ్రైవ్‌లో నా మీద ఫిర్యాదులు పంపించారు. పిర్యాదులు, సోషల్ మీడియా వార్తలతోనా రాజీనామాను పెద్దలు ఆమోదించారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదు. నేను పార్టీకి రాజీనామా చేశాను, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ ఉప ఎన్నిక జరగకుండా ఇక్కడ ఎలా జరుగుతుంది. ఉప ఎన్నిక వస్తుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పాత బట్టలు ఐరన్ చేసుకొని తిరుగుతున్నారు. కొందరు మా పార్టీ వాళ్లు కూడా తిరుగుతున్నారు. మూడేళ్లు ఎమ్మెల్యేను నేనే. మా పెద్దవాళ్లు పిలిస్తే ఢిల్లీ వెళ్లి మాట్లాడుతాను. అన్ని విషయాలు పార్టీకి చెబుతాను. చాలా మంది పార్టీనీ ఎందుకు విడిచి వెళ్లరు, ఇతర పార్టీల నుండి వచ్చిన వారు అవమానాలు ఎందుకు భరిస్తున్నారు.. ఇవన్నీ చెబుతాను. ఇవాళ లేకపోతే రేపు అయినా పిలుస్తారు అని అనుకుంటున్నా' అని ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు. నేను బీజేపీ హై కమాండ్‌ను కలిసేందుకు ప్రయత్నం చేస్తున్నాను. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మా అధిష్ఠానం పిలుస్తుందనే నమ్మకం ఉంది. వేరే పార్టీలో ఉండలేను, ఆ పార్టీలకి నేను మ్యాచ్ కాను. బీజేపీ నా ఇల్లు, రాజా సింగ్ రా అంటే వెంటనే పార్టీ లోకి వెళ్లిపోతాను. నా వెనుక ఎవరు లేరు. గతం లో 14 నెలలు బీజేపీ నుండి సస్పెండ్ అయ్యాను. నా శత్రువులు పార్టీలో ఉన్నారు, ఇతర పార్టీలో కూడా ఉన్నారు. నేను ఏ పార్టీలోకి వెళ్లినా ఆ పార్టీకి నష్టమే. టీ-డీపీ, శివసేన, జనసేన ఈ మూడు పార్టీలు మా అలియన్స్ పార్టీలే. ధర్మ ప్రచారం, నియోజకవర్గం ప్రజలే ఈ రెండే నా ముందున్న అంశాలు. నా లాంటి వాళ్ళు వస్తారు పోతారు, బీజేపీ ఉండాలి. తెలంగాణలో ఉన్న వారికి ఇవాళ కాకున్న రేపు అయినా బుద్ధి వస్తుంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది' అని ఎమ్మెల్యే రాజా సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

## బిసి రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహార దీక్ష

(మొదటి తరువాయి)

గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ .... 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని చెప్పారు. తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని మరి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఒప్పందం కారణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదని కవిత ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేసు వేయాలన్నారు. తాము ఢిల్లీలో



చేసే ధర్నాకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటు-న్నారు... ఇదేమైనా సత్రం భోజనమా ? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అఫీషియల్ గా అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఢిల్లీకి రావాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, అన్ని రాజకీయ పార్టీలకు ప్రభుత్వం లేఖలు రాయలన్నారు. పొన్నం ప్రభాకర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా శూన్యం అని రిజర్వేషన్ల విషయంలో బీజేపీ తప్పించుకుంటోందని విమర్శించారు. బీజేపీ బీసీ సీఎం, బీసీ పీఎం అంటు-న్న బీజేపీకీ బీసీలపై చిత్తశుద్ధి లేదని కవిత ధ్వజమెత్తారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జఫర్గడ్ ప్రతినిధి, జులై 29,(తరంగాలు)**
మండలంలోని సూరారం గ్రామం నందు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తల్లి బదావత్ శాంతి ఇటీవల మరణించగా కలెక్టర్ బదావత్ సంతోష్ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం షాపల్లి గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చ కృష్ణారెడ్డి మరణించగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కొనాయిచలం గ్రామం నందు మాజీ ఎంపిటిసి రడపాక ఇంద్రయ్య తల్లి ఇటీవల మరణించగా వారి ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్ ఘడ్ లో నన్ సిస్టర్స్ అరెస్టను ఖండించిన డాక్టర్ తాటికొండ రాజయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, జులై, 29,(తరంగాలు)**
:ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఇద్దరు కాథలిక్ నన్ సిస్టర్స్‌ను సిస్టర్.వందన ఫ్రాన్సిస్ ,సిస్టర్.ప్రీతి మేరీమత విశ్వాసం పేరుతో లక్ష్యంగా చేసుకొని అరెస్ట్ చేయడాన్ని , స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ సిస్టర్స్ దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించేందుకు కృషి చేస్తారు. వారు మతాల పేరుతో చిచ్చు పెట్టే వారు కాదు. సేవ ధర్మమే వారి లక్ష్యం. అలాంటి వారిని అరెస్ట్ చేయడం అత్యంత అన్యాయమైంది. ఇది మత అసహిష్ణతకు నిదర్శనం. మత స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. బాధిత నన్‌లను వెంటనే విడుదల చేయాలని, ఈ అరెస్ట్‌ల వెనుక ఉన్న కుట్రను వెలికితీయాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.ఇటువంటి సంఘటనలు బీజేపీ-ఆరెస్సెస్ పాలనలో మైనారిటీలపై సాగుతున్న కుట్రలను వెలుగులోకి తెస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అన్ని మతాలకు సమాన గౌరవం ఉండాలని, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డాక్టర్ రాజయ్య పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నగదు జమ



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జులై.29, (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో భాగంగా కేసముద్రం మండలం సప్పిడి గుట్ట గ్రామపంచాయతీ లబ్ధిదారుల ఎకౌంట్లోకి మొదటి విడత నగదు జమ అవడం జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 6 గురు లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను మంజూరు చేయగా 4 గురు లబ్ధిదారులు బానోతు నీలా, సపావట్. కౌంసల్య, బానోతు రజిత, తేజావత్ కాంతమ్మ లు బేస్మెంటు బెడ్ నిర్మాణం పూర్తి అయి వారి ఎకౌంట్లో మనిషికి లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద జమ చేయడం జరిగింది.జమ అయిన లక్ష రూపాయలకు సంబంధించిన వారి ఎకౌంట్ స్టేట్ మెంటును లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,గ్రామ కార్యదర్శి వి .వినయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డికి, మహబూబాబాద్,శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ , లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బద్రు నాయక్,బానోత్ వాలు, రవీందర్, లచ్చిరాం, లాలు, సుమన్ పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-వసతి గృహాల్లో ఇబ్బందులు పడుతున్నా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు
-ప్రభుత్వం స్పందించకపోతే జీఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం
-భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి








**గణపురం, జూలై 29 తరంగాలు:**
కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ జ్యోతిబాపూలే, మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ఆదర్శ పాఠశాల, బీసీ బాలికల వసతిగృహం, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారు సందర్శించారు. మొదట గాంధీనగర్ జ్యోతిబాపూలే వసతి గృహం సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సమస్యలడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బీసీ బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య భోజనం మెనూ వివరాలను గండ్ర దంపతులు ఆరతీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని మధ్యాహ్న భోజనం సరిగా లేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మరుగుదొడ్లు పనిచేయకపోవడంతో ముఖ్యంగా 200 మందికి పైగా ఉన్న విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. పాఠశాల అభివృద్ధి పేరుతో ఒకే చోట రెండు శిలాఫలకాలు వేసిన స్థానిక ఎమ్మెల్యే కనీసం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణమన్నారు. బాలుర మరుగుదొడ్లకు కనీసం తలుపులు కూడా లేవని విద్యార్థిని విద్యార్థులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలోనే ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల పరిస్థితి ఇంత దారుణంగా ఉందన్నారు. గత వారం తమ పార్టీ నాయకులు మోడల్ పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల పరిస్థితి పై ఆరా తీశారని స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేసిన పట్టించుకోలేదని దీంతో తామే మోడల్ పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎంతో అధ్వానంగా ఉన్నాయని పేద విద్యార్థులకు కనీస వసతులు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రజా ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పాఠశాలల కాంప్లెక్స్ కు వచ్చే ప్రధాన రహదారి గుంతల మయమై నడవలేని స్థితిలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు పట్టించుకోలేదని అన్నారు. రోడ్డుకు శిలాఫలకం వేసి రెండేళ్లు కావస్తున్నా పనులు ప్రారంభించలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మోడల్ పాఠశాల మరుగుదొడ్లపై స్పందించకపోతే జీఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తామే మరమ్మతులు చేపడతామని గండ్ర దంపతులు అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను ఆస్పత్రి నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గణపురం ఆస్పత్రిని 24 గంటల వైద్యశాలగా అభివృద్ధి చేయాలని అదనంగా వైద్యులను సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పీ ఏసిఎస్ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్ గంజి జన్నయ్య కర్కపల్లి మాజీ సర్పంచి పెంచాల రవీందర్, మాజీ ఎంపీటీసీ మండల అశోక్ రెడ్డి కొండాపూర్ మాజీ సర్పంచ్ లు గంధం ఓధాకర్ రామంచ భద్రయ్య, ఆకుల తిరుపతి,శ్రీపెల్లి రామణాచారి, పాశికంటి రామకృష్ణ,చాడా క్రిష్ణ స్వామి, హఫీజ్ , మంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల గిరిజను లను చైతన్య వంతం చేస్తున్న ఏఎన్ఎం సీత..




**పాలేరు ఆర్సీ,29జూలై (తరంగాలు)**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోల్ తండాలో గ్రామంలో మంగళవారం జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు ఏఎన్ఎం సీతా పంచాయతీ కార్యదర్శి ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో ఇంటింటి తిరుగుతూ సర్వే చేస్తూ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామ ప్రజలను కోరడం జరిగింది. వీధులలో మురుగునీరు నిలవకుండా ఉండాలని, ఇండ్లలోని డ్రమ్ములు ఇండ్ల వెమ్మటి మురుగనీరు చేరకుండా చూడాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగు మలేరియా టైఫాయిడ్ లాంటి జ్వరాలు సోకకుండా. వైద్యుల సహాయ సహకారాలు తీసుకోవాలని సూచిస్తూ, గ్రామంలో ప్రజలను చైతన్యవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సీతా, పంచాయతీ కార్యదర్శి , ఆశా వర్కర్లు , తదితరులు పాల్గొన్నారు..

## కోటగుళ్లలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

-నాగదేవుని పుట్ట వద్ద దీపాలు వెలిగించిన మహిళలు



**గణపురం జూలై 29, తరంగాలు:**



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగదేవుని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు పుట్టలో పాలు పోసి నాగదేవుని ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించారు. తమ కుటుంబాలు చల్లగా ఉండాలని నాగేంద్ర స్వామిని వేడుకున్నారు.

## ప్రభుత్వ బడికి వాటర్ ట్యాంక్ బహూకరణ

**వర్ధన్నపేట ప్రతినిధి, జులై 29,తరంగాలు:**



వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి అవసరతల నిమిత్తం గ్రామ వాస్తవ్యులు చేన్న ప్రవీణ్ కుమార్, బొజ్జ సురేందర్, నోముల శ్రీనివాసులు మంగళవారం 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన సింటెక్ వాటర్ ట్యాంకును పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదువుకునే పేద విద్యార్థుల కోసం దాతలు ముందుకు వచ్చి మౌలిక సౌకర్యాల కల్పన కోసం కృషి చేయాలని కోరారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రామస్తులు ముందుకు వచ్చి తోచిన విధంగా సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తప్పకుండా తాము చదువుకున్న పాఠశాలకు తోడ్పాటు అందించి సహకరించాలన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బ్యాట్రిస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం సహకారం అందించాలని కోరారు. విద్యార్థుల్ని మరింత ప్రయోజకులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి రాజకుమారి, ఎండి రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గుడికందుల సురేష్, గాయల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల
# సమస్యలు పరిష్కరించాలి

**-ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మించాలి**
**-ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందించాలి**
**-ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**



వరంగల్ ప్రతినిధి, జులై 29,తరంగాలు
కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. ప్రధానంగా 250 మందికి పైగా ఉన్నటువంటి ఆడపిల్లలకు కేవలం మూడు బాత్రూంలు మాత్రమే ఉండటం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి నెలకొంది. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వలన సమస్యలను పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని అన్నారు. నిర్మాణంలో ఉన్నటువంటి నూతన భవన నిర్మాణం కూడా కాంట్రాక్టర్లు దానిని నిలిపివేశారు.ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించినటువంటి ఉపాధ్యాయుని నియమించకపోవడం సిగ్గుచేటుని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ఐదు ఫీట్ల ఎత్తున ప్రహరీ గోడ నిర్మించాలని అన్నారు. వాటర్ ట్యాంకు లో కోతులు స్నానాలు చేస్తున్నాయని కనీసం వాటిని శుభ్రం చేసే పరిస్థితి లేదని విద్యార్థులు వాపోయారని అన్నారు.ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలతో పాటు జిల్లా



వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.లేనియెడల పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నగేష్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానం 2020 అమలుపై ప్రత్యేక దృష్టి





**-పీఎంశ్రీ లో ఉత్తమ పాఠశాలగా హసన్పర్తి బాలికల పాఠశాల ఎన్నికవ్వడం చాలా సంతోషకరం...**
**-పీఎం శ్రీ జాతీయ విద్యా విధానం- 2020 5వ వార్షికోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే...**
**-పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం....**
**-బాక్సింగ్ పోటీలో బ్రాండ్ మెడల్ సాధించిన విద్యార్థి వైష్ణవి నీ శాలువాతో సత్కరించి అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

హన్మకొండ ప్రతినిధి, జులై 29,తరంగాలు:
భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం-2020 విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు బాటలు వేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.పిఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హసన్ పర్తిలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్నంశెట్టి సుమాదేవి అధ్యక్షతన జరిగిన జాతీయ విద్యా విధానం- 2020 5వ వార్షికోత్సవ సమావేశంలో శిలాఫలకాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర



అభివృద్ధి, నైపుణ్యపరంగా మెరుగులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యను మలచడమే ఈ విద్యా విధానం ముఖ్య లక్షణం అని తాను దత్తత తీసుకున్న ఈ పాఠశాల పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హసన్ పర్తి జిల్లాలోనే అత్యుత్తమ పి యం శ్రీ పాఠశాలకు ఎంపిక కావడం తనకు చాలా గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ,అటల్ టింకరింగ్ ల్యాబ్ లను పరిశీలించారు. పాఠశాలల్లోని కంప్యూటర్ ల్యాబ్ కి ఫాల్ సీలింగ్, ఏసీల ఏర్పాటు మరియు పాఠశాల డయాస్ పైకప్పు ఏర్పాటు అతి త్వరలో చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఇన్ని సౌకర్యాలు ఉన్న ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు.గత పాలకుల నిర్లక్ష్యంతో విద్య వ్యవస్థ మొత్తం వెనుకబడ్డ పడిపోయిందని నేడు మన ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య వ్యవస్థను గాడిలో పెడుతూ ఎక్కడ లేని నూతన టెక్నాలజీ తో విద్యను అందించాలనే సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల




రూపాయలతో మంజూరు చేసిన విషయం అందరికీ తెలిసిందే. విద్య పట్ల మక్కువ స్పోర్ట్స్ స్కూల్ కూడా మంజూరు చేశారని మీ ఆగస్టు 15వ తేదీ దాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు అన్నారు.అనంతరం అండర్ 14 బాక్సింగ్ పోటీలో బ్రాండ్ మెడల్ సాధించిన విద్యార్థి వైష్ణవి నీ ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించి అభినందించారు.తదనంతరం పాఠశాల విద్యార్థి, విద్యార్థినీలకు భోజనం తయారుని పరిశీలించి నాణ్యమైన ఆహారం అందించాలని వారికి పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ఎ. శ్రీనివాసరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఎస్ రజిత, మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.చేరాలు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కె. కిరణ్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు టీ.తిరుపతి, మాజీ జడ్పిటిసి వింజమూరి వెంకటేశ్వర్లు, పెద్దమ్మ నరసింహారాములు, వీసం సురేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లు, ఏఎన్ఎంలు విధులకు ఆలస్యంగా రావడంతో కలెక్టర్ ఆగ్రహం



సంగెం జూలై 29 ( తరంగాలు)
మండలంలోని కాపుల కనపర్తి పి హెచ్ సి, గవిచెర్ల ఇందిరమ్మ ఇండ్లు.ఈ తనిఖీలో డాక్టర్స్ ఏఎన్ఎం విధులకు ఆలస్యంగా రావడం పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పీహెచ్ సి లో కాలం చెల్లిన మందులు ఉండడం పట్ల డాక్టర్ పై చర్యలు తీసుకోవలసిందిగా డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు ను ఆదేశించారు. గవిచర్ల లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ యాప్ లో లబ్ధిదారుల ఇండ్లకు చెల్లించవలసిన రూపాయల మంజూరుకు విడతల వారిగా అప్లోడ్ చేసే ప్రక్రియ ను స్వయంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు వినియోగించే గ్రావెల్, ఐరన్ ఇసుక, సిమెంట్ లేబర్, మేస్త్రి చార్జీలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, ఎంపీడీవో రవీందర్, మండల వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలు.



సంగెం జులై 29( తరంగాలు)
శ్రావణ మాసం మంగళవారం నాగుల పంచమి రావడం చాలా విశేషం స్వామివారికి అత్యంత ప్రీతి కరమైన పర్వదినం. ముఖ్యంగా కాలసర్ప దోష నివారణ మరియు సంతానం, వివాహం ఆలస్యం అయినా భక్తులకు నాగుల పంచమి నాడు అట్టి దోషం సంపూర్ణంగా నివారణ జరిగే విధంగా నాగుల పంచమి నాడు పుట్టలో పాలు పోయడం సంతానం అయినా దంపతులు స్వామి వారి పుట్టలో జంట వెండి నాగులు వెండి పుట్టలు స్వామి నివాసం ఉండే పుట్టలో వేసి మొక్కులు చెల్లించుకుంటారు నాగసుబ్రహ్మణ్య స్వామి ని భక్తితో కొలిచినవారికి తోడుగా ఉండి నీడల కాపాడుతాడని కోరిన భక్తులకు కొంగు బంగారమై కాపాడతాడని భక్తుల నమ్మకం శ్రీ సంఘమేశ్వరస్వామి దేవాలయం లో సంతానం కోసం వచ్చి మొక్కుకున్న భక్తులకు సంతానం అవ్వగానే వచ్చి నాగేంద్ర స్వామి విగ్రహాలను ప్రతిష్ట చేసి సంతోషాన్ని సదరు భక్తులతో పంచుకున్నట్టు అర్చకులు అప్పే నాగార్జున శర్మ తెలిపారు

## ఘనంగా సి.నా.రే జయంతి వేడుకలు

మహబూబాబాద్,ప్రతినిధి, జులై.29, (తరంగాలు)



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం తెలుగు కవి సి.నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సినారే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అనేక కవితలు, పాటలు, వ్యాసాలు రచించి తెలుగు భాషా సాహిత్య అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.సినారె రచించిన విశ్వంబర కావ్యానికి 1988లో జ్ఞానపీఠ పురస్కారం పొందాడన్నారు. 1970లో పద్మశ్రీ, 1992లో పద్మభూషణ్ అవార్డులు కూడా అందుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌకొండ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించాలి

**ధర్మసమాజ్ పార్టీ నడికూడ మండల కమిటీ డిమాండ్**

పరకాల, జులై 29,తరంగాలు :
ధర్మసమాజ్ పార్టీ నడికూడ మండల కమిటీ ఆధ్వర్యంలో స్టడీ టూర్ లో భాగంగా నడికూడ మండలం, కౌకొండ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ ను సందర్శించి హెడ్మాస్టర్ సురేందర్ నుండి అనేక రకాల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు చుక్క రత్నాకర్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ ఉంది. ఈ పాఠశాలకు పెద్ద సమస్య ఏంటంటే సైన్స్ ల్యాబ్ కోసం శాశ్వత బిల్డింగ్ పనులు ప్రారంభించి ఆరు నెలలు అవుతుంది ఆ పనిని అర్ధాంతరంగా మధ్యలోనే ఆపివేశారు.పిల్లర్స్ కోసం సలాకులు ఏర్పాటు చేశారు. కానీ కాంక్రీట్ పోయకుండా వదిలేసేసరికి సలాకులు మొత్తం తుప్పు పట్టి బిల్డింగ్ స్థలంలో పిచ్చి మొక్కలు విపరీతంగా మొలిచి చాలా అధ్వానంగా ఉందన్నారు.దీనినీ కాంట్రాక్టర్ భాస్కర్



నిర్లక్ష్యం వల్లనే ఈ బిల్డింగ్ పూర్తి కాక విద్యార్థులు సైన్స్ ల్యాబ్ కోసం అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. దీనిపై కాంట్రాక్టర్ స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ పాఠశాల ను పర్యవేక్షించాలని కోరారు. అదేవిధంగా పాఠశాలలో పి, ఈ, టి, టీచర్ లను నియమించాలని డిఈఓ ను కోరారు.అదేవిధంగా పాఠశాలలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. 4 వ అంగన్వాడి కేంద్రానికి శాశ్వత బిల్డింగ్ కోసం 2010 లో 13 లక్షల బడ్జెట్ తో సాంక్షన్ అయినా ఈ బిల్డింగ్ కి పిల్లర్స్, మరియు పై కప్పు వేసి దానిని పూర్తిగా నిర్మాణం చేయకుండా కాంట్రాక్టర్ భగవాన్ రెడ్డి నిర్లక్ష్యంతో అసంపూర్తిగా మధ్యలోనే ఆగిపోవడం జరిగింది.15 సంవత్సరాలుగా పిల్లలు సౌకర్యాలు లేక చాలా ఇబ్బందిగా గురవుతున్నారు. ఆ కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మేకల ప్రవీణ్, ధర్మ స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి పూరెల్ల విష్ణు,గ్రామ అధ్యక్షులు ఇనుగాల దిలీప్, చుక్క సూర్యం, మేకల రాజేష్, పూరెల్ల ప్రశాంత్, బాలు, సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తల్లి చిత్రా పటానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి నివాళి




జఫర్గడ్ ప్రతినిధి, జులై 29,(తరంగాలు): మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరెం లచ్చు పటేల్ తల్లి చిత్రా పటానికి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య పూలమాలవేసి నివాళు లర్పించారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలోని స్వగృహం నందు మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ అరెం ఎల్లక్క అనారోగ్యంతో ఇటీవలే మరణించింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితో పాటు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 31న స్పాట్ అడ్మిషన్లు




**జఫర్గఢ్ ప్రతినిధి, జులై, 29,(తరంగాలు ):** మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, జఫర్గఢ్ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ సంవత్సరపు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడుతాయి.ఎంపీసీ, బిపీసీ కోర్సుల్లో ప్రవేశం కోరుకునే విద్యార్థులుఉదయం 9గంటలలోపు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా గురుకులకళాశాలకుహాజరుకావలెను.స్థానాల్లో పరిమితి ఉన్నందున, ప్రాధాన్యత క్రమం ప్రకారం వెరిఫికేషన్ జరుగుతదని ప్రిన్సిపాల్ వరలక్ష్మి తెలిపారు.

## అయ్యాల వెంకట్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే నాగరాజు నివాళి



హన్మకొండ ప్రతినిధి, జులై 29,తరంగాలు: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి తండ్రి అయ్యాల వెంకట్ రెడ్డి సంవత్సరికంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు ఎంపికైన కుండె చైతన్య

### చైతన్యకు తోటి ఉపాధ్యాయులు,గ్రామస్తుల అభినందనలు



చెన్నారావుపేట,జులై 29, (తరంగాలు): వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కుండె చైతన్యను మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డుకు ఎంపిక చేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మంగళవారం తెలిపారు. చైతన్య ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాచైతన్యకు ఇనుగుర్తి మండలం లక్ష్మీపురంలోని ఎంపీపీఎస్ లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. చైతన్య తను పనిచేసే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవడం, ఐదో తరగతిలో గురుకులంలో సీట్లు వచ్చేలా విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు అవగాహనకల్పించడం తోపాటు ఆమె చేస్తున్న సామాజికసేవలను గుర్తిస్తూ ఆమెకు మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు అందజేసినట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. కాగా ఆగస్టు 30న హైదరాబా ద్ లో జరిగే జరిగే సమావేశంలో చైతన్యకు అవార్డు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చైతన్య జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడంపై తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# కొరో కేర్ నూతన షాపును ప్రారంభించిన ఏవో బి.వెంకన్న

**మహబూబాబాద్ ప్రతినిధి కేసముద్రం,జులై 29, (తరంగాలు)**

కేసముద్రం మున్సిపాలిటీ లోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో రైతు సోదరులకు మంచి నాణ్యమైన పురుగు మందులు అందిచడానికి కొరమాండల్ కంపెనీ వారు నూతనంగా కొరో కేర్ పురుగుల మందు షాపును మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న చేతుల మీదుగా నూతనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎవో బి. వెంకన్న మాట్లాడుతూ... కేసముద్రం మున్సిపాలిటీ అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కోరమండల్ వారి కోరకేర్ షాపులోని నాణ్యమైన పురుగుల మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, షాపు యజమాన్యం కూడా రైతులకు సరసమైన



ధరలకే నాణ్యమైన పురుగుల మందులను అందించే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమం లో మహబూబాబాద్ ఏరియా మేనేజర్ వెంకట్రావు, మార్కెటింగ్ మేనేజర్ మహేష్, వరంగల్ జోనల్ కంట్రోలర్ కోటి గారు, ఏరియా కంట్రోలర్



పూర్ణ,జోనల్ ట్రైనర్ రాజా రెడ్డి,స్టోర్ మేనేజర్ సాగర్, మన గ్రోమోర్ స్టాఫ్ పాల్గొన్నారు, అదేవిధంగా ఏరియా మేనేజర్ పురుగులమందులు గురుంచి,వారి సర్వీస్ ల గురుంచి మహేష్ రైతులకు వివరించడం జరిగింది.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి





**శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ చిలివేరు అభిగౌడ్**

**జనగామ ప్రతినిధి, జులై 29,తరంగాలు :** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ చిలివేరు అభిగౌడ్ ఆకాంక్షించారు.మంగళవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గం నర్మేట్ట మండలం హన్మంతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ అమ్మవారిని గ్రామ గౌడ సంఘాము సభ్యుల ఆహ్వానం మేరకు వెళ్లి దర్శించుకొని 10 వేల రూపాయలు గుడికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని అమ్మ వారి కృప,కటాక్షములతో వర్షాలు సకాలంలో పడి పంటలు బాగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ చిలివేరు అభిగౌడ్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద గౌడ్ దూసరి సిద్ది రాజయ్య, గౌడ సంఘాము సభ్యులు వెంకటేష్ గౌడ్,శంకర్ గౌడ్, సిద్దులు గౌడ్, ఉపేందర్ గౌడ్,హరిగోపాల్ గౌడ్, స్వామి గౌడ్, సురేష్ గౌడ్, వేణు గౌడ్, చంద్రమౌళి గౌడ్, రమేష్ గౌడ్, రజినీకాంత్ గౌడ్, కిరణ్ గౌడ్, సతీష్ గౌడ్, పవన్ గౌడ్, రాజు గౌడ్, రాంనర్సయ్య గౌడ్, నరహరి గౌడ్, ఆంజనేయులు గౌడ్, గ్రామ పెద్దలు, యువజన సంఘం సభ్యులు ఉన్నారు.

# దేశంలో కులగనన చేసిన రాష్ట్రం తెలంగాణ





**-బీసీల అభివృద్ధికై కట్టుబడేది కాంగ్రెస్ పార్టీ**
**-కన్నతల్లి వలె కడుపు నింపే పార్టీ కాంగ్రెస్**
**-ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్**

**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,జులై.29, (తరంగాలు)**

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన బీసీ గణన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలనలో నెరవేరిందని ఓబీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ అన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రంలో కార్యకర్తల సన్నాక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షపాతి అని అది ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల కోసం తీసుకువచ్చిందని అన్నారు.దేశంలో గతంలో ఎన్నడో జరిగిన కుల గణన కేవలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరల ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని కొనియాడారు. దేశంలో బీసీల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనా అని పేర్కొన్నారు.పేద ప్రజల కోసం సబండ వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రెండు రూపాయల కిలో బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, రుణమాఫీ, మహిళా స్వయం సహాయక సంఘాలకు పావలా వడ్డీ రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిందని



తెలిపారు.నేడు ప్రజా పాలనలో అది పది సంవత్సరాల నుండి ఎదురుచూసిన ఇందిరమ్మ ఇండ్లు ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందేలా ఇంటి నిర్మాణాలకు సహాయం చేస్తుందని తెలిపారు. అలాగే ఇన్నాళ్లు కళ్ళు కాయలు కాయసే లాగా ఎదురుచూసిన రేషన్ కార్డు లేని అనేకమందికి రేషన్ కార్డులు పంపిణీ చేయడంజరిగిందనితెలిపారు.ధనవంతుడు పొందే ఆహారం పేదవాడు కూడా పొందాలని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల నేడు పేద ప్రజలు కడుపునిండా తృప్తిగా భోంచేసే పరిస్థితి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే బిడ్డకు తల్లి వలె కడుపు చూసి భోజనం పెడుతుందని ఈసందర్భంగావారుకొనియాడారు.రెండు సంవత్సరాల లోనే ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తుందని దశలవారీగా అన్ని సంక్షేమ పథకాలు పూర్తి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.అలాగే మహిళలను కోటీశ్వరులు చేయడానికి వారికోసం అనేక పథకాలను తీసుకువచ్చిందని ఉచిత కరెంటు,ఉచిత బస్సు అలాగే మహిళా సంఘాలకు వేలకోట్ల రూపాయలను ఇస్తుందని తెలిపారు.గత ప్రభుత్వంపేదలను పట్టించుకున్న దాఖలాలు లేవని, ఎన్నికల సందర్భంలోనే ప్రజలను మభ్యపెట్టడానికి పథకాలు తీసుకొచ్చేవారని కానీ తీరా ఎన్నికలు అయిపోయాక చేతులు దులుపుకునేవారని దుయ్యబట్టారు.కానీ నేటి ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుందని ఉద్ఘాటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ ,ఓ బి సి సబ్బండ జాతుల సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు.రానున్న రోజులలో ప్రజలను మభ్యపెట్టడానికి అనేకమంది వస్తారని వలేదని వారు గత 10 సంవత్సరాలు ఉండి పేద ప్రజలకు చేసింది అంతగా ఏమీ లేదని, నిత్యం ప్రజల శ్రేయస్సు కొరకు తపించే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమములో కేసముద్రం విలేజ్ కాంగ్రెస్ పార్టి ఉపాధ్యక్షులు కత్తెరశాల శ్రీనివాస్, గ్రామ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, మండల ఓబీసీ ప్రెసిడెంట్ చిట్ల సంపత్, ఎస్టి సెల్లు అధ్యక్షులు అజ్మీర రమేష్ నాయక్, యూత్ అధ్యక్షులు ఎనమాల మహేందర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తిసురేందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోసకండ్ల సుభాష్ రెడ్డి, బొల్ల కట్టయ్య ,బోల్ల అశోక్ ,పెండలలక్ష్మణ్,కొల్లూరు స్వామి, బ్లాక్ కాంగ్రెస్ సభ్యులు భైరు వెంకన్న, బానోత్ కిషన్ నాయక్, పెండాలలక్ష్మణ్, మేకల లచ్చమ్మ,వెంకటేశ్వర్లు,యాకోబ్ రెడ్డి, ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# సంక్షేమాభివృద్ధి పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి, 29 జులై, తరంగాలు:**
ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు హైదరాబాద్లో సమావేశం నిర్వహించి జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల పురోగతిపై సమీక్షించి తగు దిశా నిర్దేశం చేసిన నేపథ్యంలో ఆయా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.వరద ముంపు నివారణలో భాగంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వద్ద నిర్మిస్తున్న నది నాలా పనులను త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, కెయంటీపీలో వన మహోత్సవంలో భాగంగా పచ్చదనం పెంచుటకు పెద్ద ఎత్తున మొక్కలను నాటాలని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డి ఆర్ డి ఎ ల ఆధ్వర్యంలో ఉన్న మహిళా సంఘాల మహిళలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. జి డబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయుటకు అవసరమైన చర్యలలో వేగం పెంచాలన్నారు. భద్రకాళి పూడికతీత పనులపై సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు.నేషనల్ గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూ నిర్వాసితులకు పరిహారం త్వరితంగా చెల్లించాలని ఆదేశించారు. పైడిపల్లి, వర్ధన్నపేట లలో గల రెండు పడక గదుల భవన సముదాయాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు.అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయా పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి కెఎంటిపి జోనల్ మేనేజర్ స్వామి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల 31న స్పాట్ అడ్మిషన్లు




**మహబూబాబాద్,ప్రతినిధి, ఇనుగుర్తి, జులై.29, ( తరంగాలు)**
బాలికల పాఠశాల కళాశాల ఇనుగుర్తి నందు 2025-26 విద్యా సంవత్సరంనకు ఖాళీగా ఉన్న ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం సీట్లకు ఈ నెల 31 న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ . జి.జయశ్రీ తెలిపారు సిఇసి గ్రూపు నందు ఎస్సీ - 14,ఎస్టిబి02,బీసీబి01, ఓసిబి02, మైనారిటీ బి01 మొత్తం: 20 సీట్లు, హెచ్ ఇ సి గ్రూపు నందు -16 ఎస్టి-01, బిసి- 05,ఓసి-02, మైనారిటీ - 01, మొత్తం బి25 సీట్లు భర్తీ చేయనున్నట్లు వివరించారు. కావున అడ్మిషన్ కోరుకునే విద్యార్థినిలు ఇనుగుర్తి కళాశాల యందు తేది: 31/07/2025 నాడు ఉదయం 9 గంటలకు విద్యార్థినుల యొక్క కుల, జనన,ఆదాయ ధృవీకరణ, ఎస్ ఎస్ సి మార్క్స్ మెమో ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఆధార్ జిరాక్స్ కాపీలు,పాస్పోర్టు సైజ్ ఫోటోలు మొదలైన ఒరిజినల్ సర్టిఫికెట్ లు మరియు ఒక సెట్ జిరాక్స్ తో అప్లై చేయగలరని ప్రిన్సిపల్ తెలియజేశారు.

## అమీనపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ




**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, జులై.29, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులకు సాదుల ముత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో నోట్ పుస్తకాలు,ఇతర సామగ్రి కేసముద్రం మాజీ ఎంపీపీ కంకల పద్మ,పూర్వ ప్రధానోపాధ్యాయులు కంకాల మల్లయ్య ల జ్ఞాపకార్థం ట్రస్ట్ కార్యదర్శి సాదుల మనోజ్ అందజేశారు.విద్యార్థిని ,విద్యార్థులకు స్కూల్ బూట్లు,మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు టి.సునీత టై,బెల్టు,బ్యాడ్జిలను సంయుక్తంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎంఇఓ కాలేరు యాదగిరి,సీనియర్ న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్,సాధుల ముత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సాదుల మనోజ్,ప్రధానోపాధ్యాయులు పత్తి వీరస్వామి లు పంపిణీ చేశారు. అనంతరం ఎంఇఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు.న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని,చదువు చాలా గొప్పదని విద్యార్థులకు వివరించారు. అలాగే సాధుల ముతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యకమంలో ఉపాధ్యాయురాలు వి.లక్ష్మి,సి ఆర్ పి సుల్తానా,ఉపాధ్యాయులు డాక్టర్ రాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





SRR FOUNDATION ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

**రాయపర్తి, జులై 29,తరంగాలు :**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసే అండగా నిలిచారు.రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కొత్తపల్లి సోమ్మయ్య, జగన్నాథపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మచ్చ యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.మంగళవారం రాయపర్తి బీఆర్ఎస్ మండల నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,
ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం,ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ సహాయాన్ని అందజేసిన వారిలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు గారే నర్సయ్య,మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత జంపి,స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతల కృష్ణారెడ్డి, ముఖ్య నాయకులు డీకొండ సంతోష్, కందుకూరి సమ్మయ్య,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్,పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ శ్రీనివాస్, కత్తి సోమన్న, రాంపల్లి రాజాలు, చెన్నబోయిన యాకయ్య, బూడిద శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మెర సతీష్**
**నాయక్ పోడు కాలని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం.**



**చెన్నారావుపేట, జులై 29, (తరంగాలు):**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు బొమ్మెర సతీష్ అన్నారు.మంగళవారం చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలోని నాయక్ పోడు కాలని లోని ప్రాథమికపాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మెర సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సతీష్ మాట్లాడుతూ చెట్లను మనం కాపాడితే చెట్లు మనల్ని, మన భావితరాలను కాపాడుతాయిని, అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ మానవాళి బాధ్యత కాబట్టి ప్రతిఒక్కరు చెట్లను నాటడమే కాకుండా, సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని పిలునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల చేత వివిధ రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు, వేప, టేకు మొదలగు మొక్కలు నాటారు.చెట్లను కాపాడుకోవడానికి వాటికి పిల్లలకు ఇష్టమైన పేర్లు పెట్టించి, ఎవరిచెట్టును వాళ్ళేకాపాడుకునే విధంగా విద్యార్థులకు దిశా,నిర్దేశం చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జాటోత్ పద్మ,అమ్మఆధర్యపాఠశాల పూర్వచైర్మన్ ఇండ్ల సమ్మయ్య,విద్యార్థిని, విద్యార్థులు, మరియు పాఠశాల సిసిసిహెచ్వెంకటమ్మ కవిత తదితరులు పాల్గొన్నారు.

## గణపేశ్వరాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రత్యేక పూజలు..





**పాలేరు ఆర్సీ, 29జులై ( తరంగాలు) :**
కూసుమంచి మండల కేంద్రంలోని పురాతన కాకతీయుల కాలంనాటి శివాలయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మంగళవారం దర్శించుకున్నారు. మంగళవారం ఉమ్మడి ఖమ్మంజిల్లా పర్యటనలో భాగంగా ఆయన కూసుమంచి శివాలయాన్ని సందర్శించారు. ముందుగా జిల్లా, మండల బీజేపీ నాయకులు నాయకన్ గూడెం వద్ద ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కాముని శ్రీకాంత్, ఆలయ సిబ్బంది రాందాస్, ఆలయ కమిటీ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి ఆధ్యంర్యంలో రామచంద్రరావుకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్యర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే నని జోస్యం చెప్పారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మండల నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్యర్యంలో మొక్క నాటారు. ఆ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవ రావు, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, నున్న రవి, ఈవీ రమేష్, నంబూరి రామలింగేశ్వర రావు, వినోద రావు, విద్యాసాగర్ రావు, గల్లా సత్యనారాయణ గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పై చీటింగ్ కేసు నమోదు

**ఐనవోలు, జులై 29,తరంగాలు :**
తప్పుడు కాగితాలు సృష్టించి, సంతకాలు ఫోర్జరీ చేసి భూమి ఆక్రమనకు ప్రయత్నించిన మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు పై ఐనవోలు పోలీసులు కేసు నమోదు చేశారు.ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఐనవోలు మండలం నందనం గ్రామానికి చెందిన గజ్జెల్లి శ్రీరాములు తండ్రి కొమురయ్య నందనం గ్రామ శివారులోని సర్వేనెంబర్ 86 గతంలో బుర్ర మాధవి అనే వ్యక్తి సానం మల్లేశం పేరు మీద ఉన్న భూమిని కొనుగోలు చేయగా, అట్టి భూమి పై గజ్జెల్లి శ్రీరాములు కన్నుపడి సనం మల్లేశం చనిపోయిన తర్వాత తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి,అతని వేలిముద్ర సంతకాన్ని ఫోర్జరీ చేసి తప్పుడు సాక్షులతో బలవంతంగా సంతకాలు చేయించి, కాగితాలు సృష్టించి భూమిని ఆక్రమించుకోవడానికి కోర్టులో సివిల్ కేసు ఫైల్ చేసి, మళ్లీ తానే తన తప్పును ఒప్పుకొని, అట్టి సివిల్ కేసును గత సంవత్సరం రాజీ పడ్డాడు. మళ్లీ వేరే చోట తనకు 03 గుంటల భూమి ఇవ్వాలని లేదంటే గతంలో తను అక్రమించదలచిన భూమిని మళ్ళీ కబ్జా చేస్తానని బుర్ర మాధవిని బ్లాక్ మెయిల్ చేసి తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని బుర్ర మాధవి ఇచ్చిన దరఖాస్తు మేరకు గజ్జెల్లి శ్రీరాములు పై ఫోర్జరీ (468 ఐపీసీ),చీటింగ్ (420)కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు.

## డెంగ్యూ నివారణకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

**-ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి**
**-నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలి**
**-చంద్రు తండాలో అదనపు కలెక్టర్ శ్రీజఆకస్మిక తనిఖీ...**



**పాలేరు ఆర్సీ,29జులై (తరంగాలు ):**
పాలేరు తిరుమలాయపాలెం మండలంలోని చంద్రు తండా గ్రామపంచాయతీలో అదనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ కేసులు నమోదు కావడంతో ఆమె ఆసుపత్రిని సందర్శించి వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి, రోగులకు మెరుగైన వైద్యం అందించాలి. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ఫార్మసీలను తనిఖీ చేసి,స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ నివారణ చర్యల్లో భాగంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి.డి-వాటరింగ్ నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల వద్ద ర్యాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉండాలన్నారు.గ్రామ యువతను టీమ్లుగా ఏర్పాటుచేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రజలలో సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచాలి. అనారోగ్యబారిన వారు వెంటనే సి హెచ్ సి లేదా జిల్లా ఆస్పత్రులకు తరలించాలని,గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. మురుగు కాలువలలో నీరు నిలకడ నివారించాలి.వీధుల్లో ఫీమొఫాస్ స్ప్రే చేసి దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి టి. రాంబాబు జిల్లా వైద్యాధికారి వి. సుబ్బారావు ఎంపీడీఓ ఎస్.కె. సిలార్ సాహెబ్, ఎంపీఓ సూర్యనారాయణ, పి హెచ్ సి డాక్టర్ వసుంధర, పంచాయతీ కార్యదర్శి చంద్రు తండా మాజీ సర్పంచ్ బోద మంచా నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

తరంగాలు
Tharangalu Daily News Paper

# బిజినెస్

## ఉద్యోగులకు టీసీఎస్ మరో షాక్..!

### నో శాలరీ హైక్స్, సీనియర్ల నియామకాలు నిలిపివేత..




భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అయితే, ఈ లేఆఫ్స్ ప్రకటన అనంతరం సంస్థ తాజాగా మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది. కొత్త ఉద్యోగ నియామకాలను నిలిపివేసినట్లు సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ లెవెల్ ఉద్యోగులను రిక్రూట్ చేసుకోకూడదని నిర్ణయించినట్లు తెలిసింది. అదేవిధంగా వార్షిక వేతనాల పెంపు, ఇంక్రిమెంట్లకు కూడా ఫుల్ స్టాప్ పెట్టినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి.అంతేకాదు, బెంచ్‌పై నియమిత కాలం కంటే ఎక్కువగా ఉన్న సిబ్బందిని కూడా తొలగించే ప్రక్రియను మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగులు 35 రోజులకు మించి బెంచ్‌పై ఉండకూడదనే నియమాన్ని టీసీఎస్ అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇక మధ్యస్థ, సీనియర్ స్థాయి ఉద్యోగుల తొలగింపు ద్వారా టీసీఎస్‌కి ఏటా 300 నుంచి 400 మిలియన్ డాలర్లు అంటే రూ.2,400 కోట్ల నుంచి రూ. 3,600 కోట్ల వరకూ ఆదా అవుతుందని ఓ సీనియర్ ఐటీ విశ్లేషకుడు అంచనా వేశారు.

## వరుస పతనాలకు బ్రేక్.. భారీగా లాభపడ్డ స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై29** : దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు తెరపడింది. బ్లూచిప్ సంస్థలకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో సూచీలు కదంతొక్కాయి. ఇంట్రాడేలో 500 పాయింట్లకు పైగా ఎగబాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 446.94 పాయింట్లు అందుకొని తిరిగి 81 వేల పాయింట్ల పైకి ఎగిసింది. చివరకు 81,337.85 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ సైతం 140.20 పాయింట్లు ఎగబాకి 24,821.10 వద్ద ముగిసింది. అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలపై ప్రతిష్ఠంభన నెలకొన్నప్పటికీ మదుపరులు కొనుగోళ్లకు మొగ్గుచూపారని, వచ్చే నెల 1న అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపుపై ప్రకటన చేసే అవకాశం ఉండటం సూచీల్లో జోష్ పెంచిందని దలాల్ స్ట్రీట్



వర్గాలు వెల్లడించాయి.

**రిలయన్స్ దూకుడు**

రిలయన్స్ షేరు దూసుకుపోయింది. కంపెనీ షేరు 2.21 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, లార్సెన్ అండ్ టుబ్రో, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటర్స్ షేర్లు ర్యాలీ కొనసాగించాయి. అలాగే ఏషియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, మారుతి, బజాజ్ ఫైనాన్స్‌లు లాభపడగా..యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, టైటాన్, ఐటీసీలు నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే రియల్టీ రంగ సూచీ అత్యధికంగా 1.64 శాతం లాభపడగా, టెలికాం 1.50 శాతం, ఎనర్జీ 1.22 శాతం, ఇండస్ట్రియల్స్ 1.20 శాతం, హెల్త్‌కేర్ 1.15 శాతం, కమోడిటీస్ 1.05 శాతం, వాహన రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి.

**టీసీఎస్ ఢమాల్**

భారీ స్థాయిలో ఉద్యోగులను తొలగించడానికి సిద్ధమవుతున్న దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)కు భారీ షాక్ తగిలింది. గడిచిన రెండు రోజుల్లో కంపెనీ షేరు భారీగా పడిపోవడంతో రూ.28 వేల కోట్ల మార్కెట్ విలువ హారతి కర్పూరంలా కరిగిపోయింది. సోమవారం 2 శాతం నష్టపోయిన షేరు, మంగళవారం ఒక్క శాతం వరకు కోల్పోయింది. దీంతో గడిచిన రెండు రోజుల్లో టీసీఎస్ మార్కెట్ క్యాప్ రూ.28,148.72 కోట్లు కరిగిపోయి రూ.11,05,886.54 కోట్లకు పడిపోయింది.

## జియో క్లౌడ్ పీసీ సేవలు

న్యూఢిల్లీ, జూలై 29

టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో.. సబ్‌స్క్రిప్షన్ ఆధారంగా పర్సనల్ కంప్యూటర్ సేవలను ప్రారంభించింది. ఇక నుంచి పర్సనల్ కంప్యూటర్‌లోనూ టీవీని తిలకించవచ్చును. కంపెనీ వెబ్‌సైట్‌లో ఉన్న సమాచారం ఆధారంగా రూ.599 ప్రారంభ ధరతో నెలవారీ ప్లాన్‌ను, దీనికి జీఎస్టీ అదనమని వెల్లడించింది. అలాగే వార్షిక ప్లాన్‌ను రూ.4,599గా నిర్ణయించింది.దీనికి కూడా జీఎస్టీ అదనంగా చెల్లించాల్సివుంటుంది. అంటే నెలకు రూ.383 చెల్లిస్తే సరిపోతున్నదన్న మాట. ఒకే ప్లాన్‌కింద పీసీ సర్వీసులు, జియోఫైబర్, జియో




ఎయిర్‌ఫైబర్ సేవలు పొందవచ్చును. 8జీబీ ర్యామ్, 100 జీబీ క్లౌడ్ స్టోరేజ్ సేవలకుగాను సబ్‌స్క్రైబర్లు..కీబోర్డ్, మౌస్‌ని తీసుకోవాల్సివుంటుంది.

# స్పోర్ట్స్

## టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న రవీంద్ర జడేజా

రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి.ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని



నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు.2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.

## బెంగళూరులో దులీప్ ట్రోఫీ.. నాగ్‌పూర్‌లో ఇరానీ కప్..!



దేశవాళీ క్రికెట్ పండుగకు మరో ఇరవై రోజుల్లో తెరలేవనుంది. ఆగస్టు చివరి వారంలో బెంగళూరు వేదికగా దులీప్ ట్రోఫీ తో డొమెస్టిక్ సీజన్ 2025–26 ప్రారంభం కానుంది. ఆ వెంటనే టీ20 ఫార్మాట్లో జరుగబోయే ఇరానీ కప్ మ్యాచ్‌లకు నాగ్‌పూర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి టీమిండియా స్టార్ తిలక్ వర్మ సారథిగా తన తడాఖా చూపించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇంటర్ జోన్ ఫార్మాట్లో జరుగనున్న దులీప్ ట్రోఫీలో తిలక్ సౌత్ జోన్ జట్టును నడిపించనున్నాడుదులీప్ ట్రోఫీ ఇంటర్ జోన్ ఫార్మాట్లో జరుగనున్న దులీప్ ట్రోఫీఆగస్టు 18న మొదలై సెప్టెంబర్ 15న ముగుస్తుంది. బీసీసీఐ కొత్తగా నిర్మించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. టైటిల్ కోసం ఆరుజట్లు కాచుకొని ఉన్నాయి. సౌత్ జోన్, సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఉత్తర జోన్, తూర్పు జోన్, ఈశాన్య జోన్ టీమ్స్ తలపడనున్నాయి. వీటిలో సౌత్, వెస్ట్ జోన్ జట్లు నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. ఆగస్ట్ 28నార్త్, ఈస్ట్ మధ్య ఆగస్టు 31న సెంట్రల్, ఈశాన్య జోన్ల మధ్య క్వార్టర్ ఫైనల్ ఫైట్ జరుగనుంది. సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకూ సెమీఫైనల్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 11న జరిగే ఫైనల్‌తో టైటిల్ విజేత ఎవరో తేలిపోనుంది.

**కరుణ్ ఏ జట్టుకు**

దులీప్ ట్రోఫీ తర్వాత నాగ్‌పూర్ వేదికగా ఇరానీకప్ జరుగనుంది. గత సీజన్ రంజీ విజేత విదర్భ, రెస్ట్ ఆఫ్ ఇండియాను ఢీకొననుంది. అయితే.. నిరుడు విదర్భ తరఫున పరుగుల వరద పారించిన కరుణ్ నాయర్ ఈసారి ఆడతాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. ఈమధ్యే అతడు సొంత జట్టు కర్నాటకకు మారాడు. కానీ, సౌత్ జోన్ సెలెక్టర్లు మాత్రం కరుణ్‌ను దులీప్ ట్రోఫీ స్క్వాడ్‌లోకి తీసుకోలేదు.

## 42 ఫోర్లు, 3 సిక్సర్లతో 401 పరుగులు.. సెల్యూట్ చేసిన వైభవ్ సూర్యవంశీ.. అసలు మ్యాటర్ ఏంటంటే?

వైభవ్ సూర్యవంశీ సీనియర్ క్రికెట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లను యోధులుగా అభివర్ణించాడు. ఈ ఆటగాళ్లు యోధులంటూ సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో ఈ బ్యాటర్స్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను డ్రా చేసుకున్నారు. ఈ నలుగురు ఆటగాళ్ళు మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో చాలా పరుగులు సాధించిన సంగతి తెలిసిందే. భారత జట్టు 401 పరుగులు చేసింది. ఇలాంటి ఇన్నింగ్స్ ఆడి చారిత్రాత్మక డ్రాను సాధించారు. భారత జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు వెనుకబడి ఉంది. ఆ తరువాత రెండవ ఇన్నింగ్స్‌లో సున్నా స్కోరుతో 2 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత, గిల్, కేఎల్ తెలివిగా బ్యాటింగ్ చేసి జట్టును ఇబ్బందుల నుంచి భారత జట్టును బయట పడేశారు.



మిగిలిన పనిని రవీంద్ర జడేజా, సుందర్ చేశారు.వైభవ్ సూర్యవంశీ తన ఇన్‌స్టా స్టోరీలో కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, శుభ్‌మన్ గిల్ పొటోలను పంచుకున్నాడు. ఇది ఈ నలుగురు బ్యాటర్స్ రెండవ ఇన్నింగ్స్‌లో చేసిన పరుగుల సంఖ్యను కూడా పేర్కొన్నాడు. మాంచెస్టర్ టెస్ట్‌లో రాహుల్ రెండవ ఇన్నింగ్స్‌లో 90 పరుగులు చేయగా, గిల్ 103 పరుగులు, రవీంద్ర జడేజా 107 అజేయంగా, వాషింగ్టన్ సుందర్ 101 అజేయంగా పరుగులు సాధించిన సంగతి తెలిసిందే.45 సిక్సర్లు, ఫోర్లతో 401 పరుగులు..

కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 238 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 103 పరుగులు చేయగా, కేఎల్ రాహుల్ 230 బంతుల్లో 90 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 8 ఫోర్లతో 90 పరుగులు చేశాడు. వాషింగ్టన్ సుందర్ 206 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. జడేజా 185 బంతుల్లో 107 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 13 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా నిలిచాడు.






తరంగాలు
Tharangalu Daily News Paper
RNI: TELTEL/2022/83463




# పెద్ది సినిమా నుండి అదిరిపోయే అప్‌డేట్..

## ఫ్యాన్స్ ఆనందానికి అవధులు ఉండవు..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం.చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ అంటున్నారు.'పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు.జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు. అచ్చం హాలీవుడ్ హీరోలా ఉన్నాడంటూ కామెంట్స్ చేశారు.

# బ్లాక్ డ్రస్‌లో మైండ్ బ్లాక్ చేస్తున్న సలార్ బ్యూటీ..

## శ్రుతిహాసన్ క్రేజీ పిక్స్

అందాల భామ శ్రుతీహాసన్ ఆచితూచి సినిమాలు చేస్తుంది. రీసెంట్ డేస్ లో వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ హిట్స్ అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. కెరీర్ బిగినింగ్ లో సక్సెస్ కోసం ఎంతగానో ఎదురుచూసిన శ్రుతిహాసన్ ఆతర్వాత వరుసగా విజయాలను అందుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్ గా మారిపోయింది.స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కు అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు తమిళ్ సినిమాల్లో హీరోయిన్ గా రాణిస్తుంది శ్రుతిహాసన్. మొన్నామధ్య హిందీలోనూ ట్రై చేసింది.. కానీ అక్కడ లక్ కలిసి రాలేదు. దాంతో ఇప్పుడు తెలుగు. తమిళ్ సినిమాల పైనే ఎక్కువ దృష్టిపెడుతుంది ఈ చిన్నది. ఇటీవలే ప్రభాస్ హీరోగా నటించిన సలార్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఇప్పుడు సలార్ 2లో నటిస్తుంది. శ్రుతి కేవలం నటిగానే కాదు సింగర్ గాను తన ప్రతిభ చాటుకుంటుంది. ప్రైవేట్ ఆల్బమ్స్ చేస్తూనే ఛాన్స్ దొరికినప్పుడల్లా సినిమాల్లోనూ పాడుతుంది. మొన్నామధ్య నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలోనూ ఓ పాట పాడింది శ్రుతి. రీసెంట్ గా కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాలోనూ ఓ పాటను ఆలపించింది. ప్రస్తుతం సలార్ 2లో నటిస్తుంది ఈ అందాల భామ. అలాగే తమిళ్ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తుంది. సినిమాలతో బిజీగా ఉంటూనే సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది ఈ వయ్యారి భామ. ఈ చిన్నది క్రేజీ ఫోటోలను పంచుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా శృతి షేర్ చేసిన ఫోటోలు అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో అదిరిపోయే ఫోటోలను పంచుకుంది ఈ వయ్యారి భామ. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి.



# గ్లామర్ డోస్ పెంచేసిన నభా నటేష్..

## ఏం అందం గురూ.. చూస్తే ఫిదా అవ్వాల్సిందే



ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే క్లిక్ అయిన హీరోయిన్ నభా నటేష్. 2018లో సుధీర్ బాబు నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమైంది అందాల భామ నభా నటేష్.ఈ బ్యూటీ అందానికి కుర్రాళ్ళు ఫిదాఅవుతున్నారు . అంతకు ముందు కొన్ని కన్నడ సినిమాల్లో మెరిసిందీ అందాల తార. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైందీ అందాల తార. ఇస్మార్ట్ శంకర్ తన అందం నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన అందంతోనూ మెప్పించింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. డిస్కో రాజా, అదుగో, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో తదితర సినిమాల్లో నటా నటేష్ అభినయానికి మంచి మార్కులు పడ్డాయి. కానీ ఆ సినిమాలేమీ హిట్ కాలేదు. చేసిన సినిమాలన్నీ వరుసగా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. అదే సమయంలో ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి కోలుకొని వరుసగా సినిమాలను లైనప్ చేసింది. కానీ ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం దక్కించుకోలేకపోతోంది. చివరిగా డార్లింగ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతోంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిస్తుంది. ఆఫర్స్ అందుకోవడంలో వెనకబడిన అందాలతో అభిమానులను కవ్వించడంలో మాత్రం ఈ భామ తోపే

# అనసూయ కామెంట్స్ వైరల్

## 30 లక్షలమందిని బ్లాక్ చేశా..



అనసూయ భరద్వాజ్.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియని ప్రేక్షకులు ఉండరు. బుల్లితెర నుంచి వెండి తెర వరకు తన అందంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది ఈ చిన్నది. న్యూస్ రీడర్ గా కెరీర్ ప్రారంభించి ఆతర్వాత యాంకర్‌గా మారింది ఈ అమ్మడు. యాంకర్‌గా ఎన్నో టీవీషోలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖ టీవీ షో జబర్దస్త్ ద్వారా అనసూయ బాగా పాపులర్ అయ్యింది. ఆ తర్వాత సినిమాల్లో నటిస్తూ మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఇక సినిమాల్లో నటిస్తూ అలరిస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్ లో వచ్చిన రంగస్థలం సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాల్లో అవకాశాలు అందుకుంది. ఇక ఇప్పుడు టీవీ షోలతో పాటు సినిమాల్లోనూ నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది.పెళ్ళై ఇద్దరు పిల్లల తల్లి అయినప్పటికీ అందంలో కుర్రహీరోయిన్స్ తో పోటీపడుతోంది ఈ ముద్దుగుమ్మ. అయితే ఈ ముద్దుగుమ్మ తన పై వచ్చిన ట్రోల్స్ కు సోషల్ మీడియాలో తనదైన స్టైల్ లో కౌంటర్లు ఇస్తుంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అనసూయ తన పై వస్తున్న ట్రోల్స్ గురించి మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. అలాగే సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ తగ్గిపోవడానికి కూడా కారణం తెలిపింది.అనసూయ మాట్లాడుతూ.. నా గురించి అడ్డగోలుగా మాట్లాడితే వెంటనే నేను సోషల్ మీడియాలో బ్లాక్ చేస్తా అని తెలిపింది. నన్ను టార్గెట్ చేసే వారిని, నా పై నెగిటివ్ కామెంట్స్ చేసేవారిని నేను దాదాపు 3 మిలియన్ మందిని బ్లాక్ చేశా అని తెలిపింది. చాలా మందికి నేను స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాను.. ఇక నేను భరించలేకపోయాను.. నా లైఫ్ లోనే కాదు, ఈ ప్రపంచంలోనే నువ్వు లేవు, ఇకమీదట కూడా కనిపించవు అని చాలా మందిని బ్లాక్ చేశాను అని చెప్పుకొచ్చింది అనసూయ. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అనసూయ కామెంట్స్ పై కూడా నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. 3 మిలియన్ మందిని బ్లాక్ చేయడం ఏంటి.? నిజం చెప్తే నమ్మేలా ఉండాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# గ్రామీణ తెలంగాణ ప్రేమకథ




గ్రామీణ తెలంగాణ నేపథ్యంతో కూడిన వెబ్ సిరీస్ 'మోతెవరి లవ్‌స్టోరీ'. అనిల్ గీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రధారులు. శివకృష్ణ బుర్రా దర్శకుడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ తెలుగులో వచ్చే నెల 8 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నటుడు, దర్శకుడు తరుణ్‌భాస్కర్ ట్రైలర్‌ను ఆవిష్కరించి మేకర్స్‌కు శుభాకాంక్షలు అందించారు.అందరినీ ఆకట్టుకునేలా 'మోతెవరి లవ్‌స్టోరీ'ని రూపొందించామని, ఆడియన్స్‌ని నవ్వించేలా, మెప్పించేలా సిరీస్ ఉంటుందని, నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ప్రాణం పెట్టి పనిచేశారని దర్శకుడు శివకృష్ణ బుర్రా తెలిపారు. ఇంకా నిర్మాత శ్రీరామ్ శ్రీకాంత్, జీ5 సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జయంత్, డీవోపీ శ్రీకాంత్ అరుపుల, హీరోహీరోయిన్లు అనిల్ గీలా, వర్షిణిలతోపాటు మరో అతిథి మధుర శ్రీధర్ కూడా మాట్లాడారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**